# సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



చిన్నగూడూరు : ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యాను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం
- నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి
- ఎమ్మెల్యే రెడ్యానాయక్

చిన్నగూడూరు, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ పాలనలోనే ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అంది రాష్ట్రం సుభిక్షంగా మారిందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో బుధవారం వీరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పనితీరును చూసిన వచ్చే ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పట్టడం ఖాయమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో ఉండేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. మరోసారి కేసీఆర్‌ను సీఎంగా చూడాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు పరామర్శ

దంతాలపల్లి/మరిపెడ: మండలంలోని కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం పరామర్శించారు. కుమ్మరికుంట్లలో రాచకొండ రాములు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దముప్పారంలో ఇటీవల మృతి చెందిన ధర్మరాపు రాములు, మల్లెల ఇద్దమ్మ, ఏర్పుల లక్ష్మి, ధర్మారాపు నర్సయ్య, కొడుపుగంటి సాయమ్మల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, నాయకులు వెంకట్‌రెడ్డి, దుండి వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, రాంనర్సయ్య, ఉపేందర్, వెంకన్న, హరీశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మరిపెడ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన నాంపల్లి జానయ్య మృతదేహం వద్ద ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాళులర్పించారు.

# జనగామ బీజేపీలో 'ముసలం'..

జనగామ, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ) : జనగామ నియోజకవర్గ బీజేపీలో ముసలం పుట్టింది.. తొలి జాబితాలో టికెట్ దక్కని బీసీ వర్గానికి చెందిన బేజాడి బీరప్ప వర్గీయుల్లో అసంతృప్తి భగ్గుమన్నది. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఇక్కడి నుంచి పార్టీ టికెట్ ఆశించారు. అవకాశం దక్కకపోవడంతో అసంతృప్తితో ఉన్న బచ్చన్నపేట మండలానికి చెందిన ఆయన వర్గీయులు, బీసీ కుల సంఘాల ముఖ్యనేతలు రహస్యంగా సమావేశమయ్యారు. అభ్యర్థిని మార్చాలని బుధవారం హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర పార్టీ ముఖ్యులను కలిసి వినతి పత్రం అందజేశారు. పార్టీ విడుదల చేసిన మొదటి జాబితాలో జనగామ బీజేపీ అభ్యర్థిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి పేరును ప్రకటించింది. టికెట్ తనకే దక్కుతుందని ఆశలు పెంచుకున్న బీరప్ప వర్గీయులు నైరాశ్యానికి గురై రెండురోజులుగా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లిలో తన వర్గీయులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. బీరప్ప అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని, మెజార్టీ నాయకులు, కార్యకర్తల అభీష్టం, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో బీరప్ప సేవలు చేస్తే కేవలం లాబీయింగ్‌తో టికెట్ తెచ్చుకున్న దశమంత్‌రెడ్డికి కనీసం గ్రామాల పేర్లు, కార్యకర్తలు బాగోగులు కూడా తెలియదని లేఖలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తే లేదని బీరప్ప వర్గీయులు అధిష్టానం వద్ద చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్, బీజేపీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, జాతీయ పార్లమెంటరీ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పేర్లతో కూడిన ఒక లేఖను జనగామ బీజేపీ అసమ్మతి నాయకులు బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందజేశారు. జనగామలో అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న తీరును కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని లేఖలో పేర్కొన్నారు. బీజేపీలో బీసీ స్థానికుడికి టికెట్ వస్తే అత్యధిక ఓటర్లు బీసీలు ఈ నియోజకవర్గంలో పార్టీ పక్షం ఉండే అవకాశం మెండుగా ఉండగా, ఈ అవకాశాన్ని రాష్ట్ర నాయకత్వం వదిలేసిందని పేర్కొన్నారు. పార్టీ నిర్వహించిన సర్వేలో ముందున్న వ్యక్తికి టికెట్ ఇవ్వకుండా బీజేపీ తప్పిదం చేసిందని లేఖలో పేర్కొన్నారు. సర్వేకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కార్యకర్తలకు ఆత్మహత్య సాదృశ్యం లాంటిదని ప్రస్తావించారు.

### బీరప్ప వర్గీయుల అసమ్మతి సమావేశం

### హైదరాబాద్ గన్‌పార్కు వద్ద నిరసన

బీజేపీలో కురుమలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ తమ కులానికి చెందిన నాయకులకు టికెట్లు కేటాయించాలని బుధవారం కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమితి రాష్ట అధ్యక్షుడు గొరిగె నర్సింహ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన బీజేపీ తమకు ఒక్క టికెట్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. కురుమలకు టికెట్ల ఇవ్వకుంటే బీజేపీ సభల్లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేశ్, జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీశైలం, గౌడ రాజ్ కుమార్, కేవైసీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్, ఉబ్బటి సత్యం, జోగు సోమయ్య, కట్నె సాయి కుమార్, చిందం రాజ్, జిల్లా కార్యదర్శి ఉబ్బటి సత్యం, మిర్యాల సాయి కుమార్, గొడిచర్ల శ్రీశైలం, బీ సాయిరాం, బక్క కన్ని పాల్గొన్నారు.

# కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా



లచ్చ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- అభివృద్ధి పథకాల అమలులో మనమే నంబర్‌వన్
- మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న
- పలు తండాల్లో జోరుగా ప్రచారం

డోర్నకల్, అక్టోబర్ 25 : మ్యానిఫెస్టోలో కేసీఆర్ బీమా ప్రతి ఇంటికీ ధీమా అని, అభివృద్ధి సంక్షేమ పథకాల్లో మనమే నంబర్‌వన్ అని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకంట్ సింగ్ తండా, ఎర్రమట్టి తండా, లచ్చ తండా, రాజు తండాల్లో ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కర పత్రాలను ప్రజలకు అందించి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి రెడ్యా నాయక్‌ను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. అన్నపూర్ణ పథకం, దివ్యాంగులకు ఆసరా పెన్షన్ రూ.6 వేలు, రైతు బంధు రూ.16 వేలు, గ్యాస్ సిలిండర్ రూ.400 అందించడం ద్వారా పేదలకు మ్యానిఫెస్టో ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పని నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యా సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, బీఆర్ఎస్ నాయకులు బోడ హరిలాల్, ధరావత్ కృష్ణ, గౌస్ పాషా, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రచక్రుతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

### పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నర్సింహులపేట, అక్టోబర్ 25 : పేదల సంక్షేమం కోసం పేదల సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు టేకుల యాదగిరెడ్డి, మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం, కొమ్ములవంచ జీపీ పరిధిలోని దుబ్బతండా, జయపురం, రూప్లాతండా జీపీ పరిధిలోని ఎర్రచక్రుతండా, బాసుతండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో బీఆర్ఎస్ గడపగడపకూ చేరుకుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రతి గ్రామం అంచనాకు మించి అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ఊహించని స్పందన రావడంతో ప్రతి పక్షాలకు నోట మాటరావడం లేదన్నారు. రూ. 400లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు తెల్ల రేషన్ కార్డుదారులకు రూ. 5 లక్షల బీమా పథకాలు పేదలకు వరంలాంటిందన్నారు. కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రామన్న, వెంకన్న, లింగారెడ్డి, భిక్షం, సురేశ్, యాకన్న, శ్రీను, రవి, నర్సింహారెడ్డి, లక్ష్మణ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పోలీస్ సిబ్బంది చూడాలి

- సీపీ అంబర్‌కిశోర్ ఝా
- హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ తనిఖీ

హసన్‌పర్తి, అక్టోబర్ 25: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా పోలీసు సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోలీసులు పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ధైర్యంగా ఓటు వేసేలా రక్షణ కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చదనం పరిశుభ్రతను చూసి సీపీ మురిసిపోయారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ డెవిడ్‌రాజ్, సీఐ తుమ్మగోపి, ఎస్సైలు అశోక్‌కుమార్, సురేశ్‌కుమార్, వలి, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది బైండోవర్

డోర్నకల్, అక్టోబర్25 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్టు షాపుల నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు ఎస్సై సంతోష్‌రావు బుధవారం తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్న 15 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఇకపై బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

## వంశీ ల్యాబ్, కలకత్తా క్లినిక్ సీజ్

డోర్నకల్, అక్టోబర్ 25 : డోర్నకల్ పట్టణంలో వంశీ ల్యాబ్, కలకత్తా క్లినిక్‌ను డీఎంహెచ్‌వో అంబరీష బుధవారం తనిఖీ చేసి సీజ్ చేశారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజ్ చేసిన క్లినిక్, ల్యాబ్ తీస్తే క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, సీహెచ్‌వో కృష్ణార్జున్‌రావు, సీహెచ్‌వో వీరబాబు పాల్గొన్నారు.



క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో